శ్రీ మదచలఋషి రామడుగు శివరామ దీక్షితగురు

పీఠాభ్యుదయం

వ్యతిరేకశక్తుల, పరాజయం

★

గ్రంథ ప్రకాశకులు.

శిష్యమండలి: శ్రీ మదచలఋషి రామడుగు శివరామ దీక్షిత
గురుపీఠ రాజయోగాశ్రమం.

కంజరిగూడా - శికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్,

శ్రీ మదచలఋషి రామడుగు శివరామ దీక్షితగురు

పీఠాభ్యుదయం

వ్యతిరేకశక్తుల, పరాజయం

★

గ్రంథ ప్రకాశకులు.

శిష్యమండలి: శ్రీ మదచలఋషి రామడుగు శివరామ దీక్షిత
గురుపీఠ రాజయోగాశ్రమం.

కంజరిగూడా - సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్,

శ్రీ గురుభ్యో నమః

మున్నుడి

శ్రీ మదచలఋషి రామదుగు శివరామదీక్షిత గురు పీఠ రాజయోగాశ్రమ, సిద్ధాంత పద్ధతి సరిగా తెలియనివారు సాంప్రదాయక బోధాధికారులమని, అచలపరిపూర్ణ గురువుల మని, చెప్పుకొనుచు. సాంప్రదాయకేతర పద్ధతులగు ఆచార విచారంబులవలంబించి. తమ్మాశ్రయించిన శిష్యులకుకూడ వానినే బోధించి పీఠమునకపఖ్యాతి తెచ్చుచున్నందున, పవిత్ర మగు యీ అచల పరిపూర్ణబోధ విధానమును, సాంప్రదాయక మూలపురుషులను, నానావిధముల నిందించుచూ యితరులు గ్రంధములుగూడ వ్రాసి ప్రచురించినారు. అనర్థకములగు యీ ఆచార విచారములు వ్యక్తిగత దోషంబులు మాత్రమే కాని నిజ సాంప్రదాయక సిద్ధాంతమునందు ఏ లాంటి దోష ములు లేవని, విజ్ఞానలోకమున కెరుకపరచి, పీఠధర్మమును, పవిత్రతను. కాపాడుట నాధర్మమును, బాధ్యతయు నైయున్నం దున, పీఠాధికార నిర్ణయము, బోధాధికార నిర్ణయము. భక్త మండలి నిర్ణయము, సిద్ధాంత పద్ధతిగా వారి వారి కర్తవ్య నిర్వాహణకు వలయు నియమావళి. నేర్పరచి రిజిస్ట్రేషనురీత్యా ప్రభుత్వమునందు చట్టబద్ధము చేయించి. నిజసాంప్రదాయక ఆచార విచారంబులు పరిశుద్ధముగానుంచు ప్రయత్నములో ఏతద్విషయములు పత్రికాముఖమున ప్రకటించుట జరిగినది. వెంటనే "మేము విధిని షేధములకతీతులము"ని చెప్పుకొంటూ అనాచార పద్ధతులవలంబించి వానినే పీఠధర్మములుగా, ప్రచా రము చేస్తూ వుండిన వారిలో కల్లోలములు చెలరేగినవి. చాలు మాటులనుండి కొందరు అసత్యారోపణలు గావించుచు వార్తా పత్రికల ద్వారాను కరపత్రముల ద్వారాను అక్రమ

ముగా నన్ను దూషించుట ప్రారంభించిరి. స్వయంరక్షణార్థము జవాబుగా కొన్ని కరపత్రములు ప్రకటించి యుంటిని. ఆ సందర్భములో మొదట్లో క్రిమినలు కేసులు, పిదప సివిలు దావాలు హైకోర్టువరకు పోరాడుట జరిగినది. పర్యవసానముగా అచలఋషి రాముడుగు శివరామదీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమమునకు విజయమే చేకూరినది. అభివృద్ధి నిరోధక శక్తుల కపజయమున్ను వాటిల్లినది. ఐనను తామే జయించితిమని ప్రజలను పెడదారుల బెట్టుటకై, నెం 6381 కుమ్మరిగూడెం శికింద్రాబాద్ నుండి ఒక చిన్న పుస్తకం ప్రకటింపబడింది. అందు సత్యవిషయములు మరుగుపరచ బడినవి. అసత్యములు సత్యముగా ప్రదర్శింపబడినవి, సివిలుదావాలలో వాదియెవరో గూడ గ్రంధప్రకాశకులు విస్మరించినట్టు తోచుచున్నది. ముందుగా, వాది దయానంద పౌన్నాల రాజయోగికాదనియు (శ్రీ) మదచలఋషి రాముడుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమము. వాదియై యున్నదనిన్ని వారు గుర్తించవలసి యున్నది

వున్నదున్నట్లుగా సత్యమును లోకమునెదుట నుంచ గోరి శిష్యమండలివారు యీచిన్న పుస్తకమును ప్రకటించుచున్నారు. న్యాయాధిపతుల తీర్పులలోని ముఖ్య వాక్యము యథాతథముగ యిందుచేర్చి వానికి సరియగు తెలుగుతర్జుమా యిచ్చి యున్నారు. విజ్ఞులు సత్యమునే స్వీకరింతురుగాక!

నెం 2362 కంజరిగూడ శికింద్రాబాద్ ఆంధ్రప్రదేశ్	యిట్లు అచలఋషి దయానంద పౌన్నాలరాజయోగి (శ్రీ) మదచలఋషి రాముడుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమ పీఠాధిపతి

క్రిమినల్ కేసులు (దయానంద పొన్నాల రాజయోగిగారు ప్రారంభించినవి.)

న్యాయాధిపతుల నిర్ణయములు

1. డిస్ట్రిక్టు మేజస్ట్రీటు కోర్టుఫైలు. Cr. C. No. *23-2-50* తీర్పు తేదీ 7-5-51.

ఫిర్యాదీ:- దయానంద పొన్నాల రాజయోగి

ముద్దాయీలు:- కొండోజు శీతయ్య మరి అరుగురును

కేసు పర్యావసానం:- ముద్దాయీలు ఏడుగురున్ను డిశ్చార్జి చేయబడిరి.

షరా:- అయితే ఈతీర్పు సెషన్సు కోర్టులో రద్దుచేయబడినది. కనుక యిందలి వాక్యములకు ఎట్టివిలువయున్ను లేదు. పీఠాధికార నిర్ణయవిషయమని యీ కేసులో శుద్ధ అప్రస్తుత విషయంగా తర్వాత తోలువ నర్సిములు చేసిన అప్పీళ్లలో సెషన్సుకోర్టుయొక్క న్యాయాధిపతులే తీర్మానముచేసియున్నారు. అట్టి విలువలేని వాక్యాలనుబట్టుకొని వేళ్ళాడుతూ ముద్దాయీలు తమపుస్తకం 6, 7 పేజీలలో ముద్రించుకొన్న విషయములు ఎంతమాత్రం పాటింపదగినవికానేకావు. చెల్లతగిన ఏతీర్పులోను సన్నదు దొంగసన్నదు అని అభిప్రాయమీయబడలేదు.

2. సెషన్సు జడ్జికోర్టులో. క్రిమినలు రివిజన్ పిటీషను.

నెం. 119/6 ఆఫ్ 1951-52

పిటీషనరు:- దయానంద పాన్నాలరాజయోగి

రెస్పాండెంట్లు:- తోలువ నర్సిములు మరి ముగ్గురు.

తీర్పు తేదీ 24—9—61

ఇందు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు తీర్పును రద్దుపరచి క్రిమ ప్రకారం తోలువ నర్సిములు, సి. వి. గుప్త. తోట వెంకట స్వామి గార్లపై కేసు ఫైలులో వేసుకొని విచారణచేయమని డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఆజ్ఞాపించబడెను.

పరా:- ఈ పిటీషను విషయంలో ఆగ్రంధ ప్రకాశకులు తమ పుస్తకం 7వ పేజీలో వ్రాసికొన్న వ్రాత శుద్ధతప్పు. అసత్యము. "పీఠాధికారమునకు సంబంధించినంతవరకు డిస్ట్రిక్టు మేజస్టేటు తీర్పుతో యేకీభవించుతూ" అనుమాటలు కల్పితములు. సెషన్సు జడ్జి ఆవిషయం తనతీర్పులో అసలు ప్రస్తావించనేలేదు. ఎందుకో యీఅసత్యప్రచారం?

3. శికిందాబాద్ డిస్ట్రిక్టు మేజస్ట్రేటు కోర్టుఫైలు.

క్రిమినలు కేసు నెం 21/2 ఆఫ్ 1951.

తీర్పు తేదీ 11—6—52

ఫిర్యాది.- దయానంద పాన్నాలరాజయోగి

ముద్దాయీలు:- తోలువ నర్సిములు మరి యిద్దరు.

పర్యవసానం:- తోలువ నర్సిములు, తోట వెంకటస్వామి గార్లను దోషులుగానిర్ణయించేసి ఒక్కొక్కరికి రు200/లు చొప్పున జరిమానాయున్ను జరిమానా చెల్లించనిచో ఒక నెల ఖైదు శిక్షయున్ను విధించిరి.

పరా:- జరిమానా చెల్లించనిచో ఒక నెల ఖైదు అనేవిషయం ముద్దాయీలు తమ పుస్తకంలో తెలియపరచనేలేదు.

4. సెషన్సు జడ్జి కోర్టులో

క్రిమినలు అప్పీల్లు నెం 79/6 & 80/6 of 1952

అప్పీలెంటు:- 1. తోలువ నర్సిములు
2. తోట వెంకటస్వామి.

రెస్పాండెంటు:- దయానంద పొన్నాల రాజయోగి.

పర్యవసానం:- తీర్పు తేదీ 20—1—53.

తోలువ నర్సిములురొక్క అప్పీలు డిస్మిస్ చేసి శిక్షఖాయపరచ బడెను. తోట వెంకటస్వామి అప్పీలు అంగీకరించి శిక్ష రద్దుచేయబడెను.

పరా:- యీతీర్పునందలి జడ్జిగారి యీ దిగువ వాక్యములు గమనార్హములు.

So I do not feel myself called upon for the purpose of the decision of this case to decide whether the complainant had any title to call himself "Pethadhikari" and whether the sannad

which he has produced in support of this is genuine or not. The whole matter to my unind is not relavant for the decision of the point at issue.

తాత్పర్యం= "ఈ కేసు తీర్మానించువట్ల, పీఠాధికారి అనిపించు కొనుటకు ఫిర్యాదీకి హక్కువున్నదా లేదా అనే విషయం గాని, అట్టి పీఠాధికారమున్నదను హంశమును బలపరచు టకై దాఖలుచేసిన సన్నదు నిజమైనదా కాదా? అనే విషయం గురించిగాని తీర్మానించుట నావిధియని నేను తలంచుటలేదు. యీవిషయమంతా, అసలు తగాయిదా హంశమును తీర్మానించుటకు శుద్ధ అప్రిస్తుతం." అని వ్రాసిరి.

5. హైకోర్టులో

రివిజను పిటీషను నెం 629&1302/6 అఫ్ 52-53

తీర్పు తేదీ 15—6—53

పిటీషనరు:- తోలువ నర్సిములు

రెస్పాండెంటు:- దయానంద పాన్నాల రాజయోగి.

పర్యవసానం:- 1. తోలువ నర్సిములుగారిపై శిక్ష రు 50/లకు తగ్గింపబడెను.

2. దయానంద రాజయోగిగారు, తోట వెంకటస్వామిగారిపై శిక్ష తీసివేయకూడదని దాఖలు చేసిన రివిజనుపిటీషను కొట్టివేయబడెను.

క్రిమినలు కేసులు (దయానంద పొన్నాల రాజయోగిగారిపై ప్రతిపక్ష సంఘంవారు దాఖలుచేసినది.)

న్యాయాధిపతుల నిర్ణయములు

1. సికింద్రాబాద్ డిస్ట్రిక్టు మేజస్ట్రీటు కోర్టులో
క్రిమినలు కేసు నెం 25/2 of 1951

ఫిర్యాది:- తోలువ నర్సిములు
ముద్దాయీ:- పొన్నాల రాజయ్య

మానవష్టముకై పెట్టిన క్రిమినలు కేసు.

పర్యవసానం:- తీర్పు తేదీ 14—8—52
కేసు కొట్టివేయబడెను.

పరా:- యీతీర్పునందలి జడ్జిగారియొక్క యీదిగువనుదహరించిన వాక్యములు గమనార్హములు.

He (Accused) contends that as a pithadhikari or Bodhadhikari, the latter having been admitted by the complainant, has a right to admonish any of the members of the Sangham who is seen going against descipline and traditions of the Sangham. I abstain from expressing any view, whether the accused is a Pithadhikari. It is a matter for civil courts to decide if it comes under their purview. In a previous

criminal proceeding this court has held that the accused was never evpelled from the sangham. I hold so in this case also. I think that for the purpose of this case the admitted authority vested in the accused as Eodhadhikari is sufficient. The complainant has made imputation concerning the accused in his article and thus in a way has revolted against him. It is in response to that the article under considration was publised. The complainant did not prove that receiving a title Pithadhikari is contrary and harmful to the Sangha m.

యింద్కు తాత్పర్యము:- "సంఘ సభ్యులలో ఎవరైనా సంఘ సాంప్రదాయములకున్ను సంఘముయొక్క క్రమశిక్షణా విధానమునకున్ను విరుద్ధముగా నడచినచో, పీఠాధికారిగాగాని లేక భోధాధికారిగాగాని(బోధాధికారం ఫిర్యాదీవప్పుకొన్నదే) అట్టివారిని మందలించుటకు తనకు హక్కు కలదని ముద్దాయీ వాదించెను. ముద్దాయీ పీఠాధికారి అవునా కాదా అనేవిషయంపై ఏ అభిప్రాయమును నేను వెల్లడించబోను. విచారణకు తమయెదుటకువస్తే సివిలుకోర్టులు దానిని పరిష్కరించాలి. ఇంతకుపూర్వం ఒక క్రిమినలు కేసులో, సంఘమునుండి యీముద్దాయి యెన్నడూ బహిష్కరింపబడలేదు. అనిఈకోర్టు తీర్మానించియున్నది. ఈ కేసులోకూడా అట్లేతీర్మానిస్తూవున్నాను. బోధాధికారిగా ముద్దాయీకిగల నిర్వివాదాధికారమేచాలు ఈకేసు పరిష్కరించివేయుటకు. ఫిర్యాది తనవ్యాసములో ముద్దాయీని గురించి ఆరోపణచేసియున్నాడు. గనుక ఒక విధంగా ముద్దాయిపైన తిరుగుబాటుచేసినట్లే. ఈఆరోపణలకు

సమాధానంగానే, ఋపుడీతగాయిదాలోవున్న వ్యాసము ప్రకటింపబడింది. పీఠాధికారి అనే బిరుదును స్వీకరించడం సంఘమునకు బాధాకరమనిగాని విరుద్ధమనిగాని ఫిర్యాదీరుజువుచేయలేదు." అని తీర్పులో వ్రాసిరి.

2. సెషన్సు జడ్జి కోర్టులో

క్రిమినల్ రివిజన్ నెం 149/9 ఆఫ్ 1952-53

పిటీషనరు.- తొలువ నర్సిములు

రెస్పాండెంటు- పొన్నాల రాజయ్య

నెం 1 రు పై కేసులో తీర్పుపైన ఫిర్యాది ఈ పిటిషను దాఖలుచేసెను.

పర్యవసానం- తీర్పుతేదీ 8 ఆగస్టు 1953

ఈ పిటిషను కొట్టివేయబడెను.

పరా- ఈ రెండు కేసులగురించి ప్రతివాదుల సంఘంవారు తమ చిన్న పుస్తకములో ప్రకటించుటయే మాని ఈతీర్పులను ప్రజలనుండి మరుగుపెట్టుటకు కారణమేమో! కారణం వేరేచెప్పవలెనా? "సత్యమేవజయతే" అని వ్రాసినారుకాడా- సత్యమును మరుగుపరచుట అసత్యంకాదు కాబోలు!

పరా:- 1. దయానంద పొన్నాల రాజయోగిగారుఫిర్యాదిగానుండి నడిపిన క్రిమినల్ కేసులో తుదితీర్పుకూడా వారి

కనుకూలమై ముద్దాయి తోలువ నర్సిములుకు శిక్ష ఖాయపడెను

2. తోలువ నర్సిములు ఫిర్యాదిగానుండి ఆయనపై నడిపిన క్రిమినలుకేసు రెండు కోర్టులలోనూ కొట్టివేయబడెను, కనుక మొత్తం క్రిమినలుకేసులలో కేవలం వ్యక్తిగతంగా చూచుకొన్నా దయానంద పౌన్నాల రాజయోగిగారిదే విజయం. ప్రతిపక్షులకే అపజయం.

సి వి లు దా వా లు

న్యాయాధిపతుల నిర్ణయములు

1. అడిషనలు మునసబు అండ్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుకోర్టులో సికింద్రాబాద్.

అసలుదావా నెం 122/1 of 1954

వాది- శ్రీమదచల ఋషిరామదుగు శివరామదీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమము. హిల్ స్ట్రీటు, శికింద్రాబాద్– తరపున అధ్యక్షుడు దయానంద పౌన్నాల రాజయోగి శికింద్రాబాద్.

ప్రతివాది- అరిగె రామస్వామి. 6381, కుమ్మరగూడా శికింద్రాబాద్

దావావిషయం- 11-1-1950 తేదీని శ్రీమదచల ఋషిరామ దగు శివరామ దీక్షిత గురుపీఠరాజయోగాశ్రమము అనే

పేరుతోనూ, దయానంద పాన్నాల రాజయోగిగారు దాని కధ్యక్షులుగాను, వాదిఒక రిజిష్టరు కాబడిన సంఘమైయుండి ఆపేరుతో అధ్యక్షుడైన దయానంద పాన్నాల రాజయోగి ద్వారా ఈదావాచేస్తూ (1) ఈపేరు వుపయోగించుకొనుటకున్ను, ఈపేరుతోనూ బిరుదుతోనూ ప్రచారముచేసుకొనుటకు, తనకే ప్రత్యేకహక్కు కలిగియున్నదనిన్ని

(2) శివరామదీక్షిత అచలగురుపీఠం అనేపేరుతో ప్రతివాది కరపత్రములు ప్రకటించెననిన్ని (3) అది ప్రజల హృదయములలో గందరగోళము కల్గించి వాది (సంఘమునకు)కి నష్టము కలిగించెననిన్ని (4) కరపత్రములు ప్రకటించిన ది 26-5-54 తేదీని, ఈదావా కారణం కలిగెననిన్ని (5) ఈపేరు వుపయోగించుటకు ఒక్క వాదికే హక్కుకలదని డిక్లరేషను యిప్పిస్తూ సదరుపేరుతో గ్రంధములు అచ్చొత్తించకుండానున్ను పనిసాగించకుండానున్ను ప్రతివాదిని నిరోధిస్తూ శాశ్వతపుయింజంక్షను ఆర్డరు యిప్పించమనిన్ని వాదికోరిక.

వాది వాదనలోని ముఖ్యవిషయములు

(ప్లయింటులోను సాక్ష్యములోను తేలినవి)

1) అచలఋషి రాముడుగు శివరామతీక్షిత గురుపీఠమున్నది,

2) ఆపీఠమునకొక పీఠాధికారియుండును. ఉపపీఠములు ఏర్పరచుట పీఠధర్మములను పీఠగ్రంధములను రక్షించుట, వారి విధ్యుక్తధర్మము.

3) పీఠాధికారియొక్క ఆజ్ఞానుసారమువర్తించు బోధాధికారు లుందురు. శిష్యులకు బోధచేయుటకు మాత్రమే వీరికధికారముగలదు. యితరాధికారమేమియు వీరికుండదు .

4) పీఠధర్మపద్ధతిగా నడచుకొనే శిష్యమండలి యీపీఠమునకుండును.

5) దయానంద పొన్నాల రాజయోగిగారు పీఠాధికారం పొందినారు.

6) పీఠాధికారి నిర్ణయము, బోధాధికారి నిర్ణయము, శిష్యమండలి నిర్ణయముగావించి పీఠధర్మములను క్రోడీకరించి నియమావళి నచ్చొత్తించి, వాది సంఘమును దయానంద పొన్నాల రాజయోగిగారు రిజిష్టరు చేయించినారు.

7) ప్రతివాది శివరామ దీక్షితపీఠం పేరుచెప్పుకొంటూ వాస బోధవంటి యితర బోధలను చేస్తూవున్నాడు

స్టేటుమెంటునుబట్టిన్ని సాక్ష్యాంగ్మూలముబట్టిన్ని ప్రతివాదన:

1. వాది సంఘంవంటి సంఘం లేదు. అట్టిసంఘమునకు వాది అధ్యక్షుడుకాడు.
2. సంఘం రిజిస్ట్రేషను లాప్రకారం చెల్లదు.
3. వాదికి అధికార పత్రికగాని, దీక్షానామంగాని లేదు.
4. వాదికి శాసనము యివ్వబడుట శుద్ధ అబద్ధము
5. డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు జడ్జిమెంటులో యీశాసన పత్రిక అబద్ధమైనదని, సృష్టిఅని వ్రాసినాడు.

6] ఈ వేదాంత పద్ధతిలో పీఠముగాని ఉపపీఠముగాని పీఠాధి కారిగా ఏఒక్కరైనా నియమింపబడుటగాని లేదు,

7] వాదికి పీఠగ్రంథముల ముద్రించు ప్రత్యేకాధికారంలేదు.

8] వాది 1945 సం॥రం వరకు మాతో ఆరాధనలు జరుపు చుండేవాడు కాని దర్శిలాను యీ సిద్ధాంతపద్ధతికి విరుద్ధం గా జయంత్యుత్సవములు జరిపించుట ప్రారంభించినాడు.

9] రిజిస్ట్రేషనువల్ల వాదికి ప్రత్యేకాధికారము లేవీకలుగవు.

10] ప్రతివాదికి ప్రబోధచేయు నధికారము కలదు.

11] మా సాంప్రదాయంలో బోధాధికారులుంటారు. వారి పైన అధికారి అనేవాడుండడు.

Result:- There fore it is ordered that the suit of the plaintiff is disuissed for want of sufficient evidence against the deft and the plff should pay the costs of the deft,

తాత్పర్యం- పర్యవసానం: వాది దావా, సరిపడినంత సాక్ష్యం లేనందువల్ల, డిస్మిస్ చేయుటకు ఆజ్ఞాపించడమైనది. వాది ప్రతివాదికి ఖర్చులు చెల్లించవలెను.

జడ్జిమెంటులోని ముఖ్యాంశములు

Issue No. I: Are the plaintiffs a duly registered society with Ponnala Rajayya as its president? Are the plaintiffs in the circumstances entitled to file this suit· Is the Registration valied·

"Ex P. 6 and 6-A show that this society is registered in the name and style of srimad Achala Rishi Ramadugu Sivarama Deekshita Gurupeetha Rajayoga Ashram, Ex 7 and 7 A. are the rules of the said society. From this it is clear that plff is the president and has got wide powers in that society. According to the preamble of the public societious Registration Act of Hyderadad a society can be established for the fulfilment of religious purposes. The present society is established to define religious knowledge as preached by Achala Rishi, the founder, According to section 7 of this Act, a chairman can also sue on behalf of the society therefore the plaintiff is entitled to sue on behalf of this registered society and the registration of the society is valid. Therefore issue No. 1. is decided in favour of the plaintiff"

తాత్పర్యం:- 1వ సారాంశము:- వాది క్రమప్రకారం రిజిష్టరు కాబడిన సంఘమేనా? దానికి పొన్నాల రాజయ్య అధ్యక్షుడా? వాదికి యీపరిస్థితులలో దావా చేయుటకు హక్కు గలదా? రిజిస్ట్రేషను న్యాయసమ్మతమైనదేనా?

"ఈ సంఘము శ్రీమదచలఋషి రామడుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమము అను పేరుతో రిజిష్టరు కాబడినట్లు Ex P 6 మరియు P 6 (a) చూపుచున్నవి. Ex P 7 P 7 (a)సదరు సొసైటీ నిబంధనలు. వీనివలన వాది ప్రెసిడెంటు అనిన్ని, ఆయనకు విపులమైన అధికారము కలద నిన్ని స్పష్టపడు చున్నది. హైదరాబాద్ పబ్లిక్ సొసైటీస్ రిజిస్ట్రే

షను ఆక్టుయొక్క ఉద్దేశములను తెలుపు తొలిపలుకు [Preamble] ప్రకారము, మత విషయములు లేక ఆశయములు నెరవేర్చుటకుగాను ఒక సంఘమును స్థాపించవచ్చును. ఈ సాంప్రదాయము స్థాపించిన అచలఋషియొక్క ప్రబోధ విధానమును నిర్ణయించుటకే సంఘము ఏర్పాటు చేయబడెను. ఈ యాక్టు 7వ సెక్షను ప్రకారం సొసైటీ తరపున ప్రెసిడెంటు దావా దాఖలు చేయవచ్చును. కనుక, యీ రిజిష్టర్డు సొసైటీ తరపున వాది దావాచేయుటకు హక్కుగలిగి యున్నాడు. ఈ సొసైటీ రిజిష్టరు చెల్లతగినదియే అయివున్నది. కాబట్టి ఈ సారాంశము వాది తరపున తీర్మానించడమైనది." అనితీర్పు వ్రాసినారు.

2. 2 (a)సారాంశములు ముఖ్యమైనవికావు వానిని గురించి ఈ జడ్జిమెంటులో చర్చయున్నా లేదు, 3. 3 (a), 4 సారాంశములు ముఖ్యములు.

3rd issue: Is Ponnala Rajayya the peethadhikari and Bodadhikari of Achala Rishi Ramadugu Siva Rama Deekshita Gurupeetha Rajayogasramam?If so is he empowered to start Sub Peethams and print books.
3 (a) Was the Sasanam genuine one? Was it duly delivered to the said Rajayya.

ఈరెండు సారాంశములపైన వాది ప్రతివాదుల సాక్ష్యసాధనములను చర్చించి చివరకు

"From the evidence the Genuiness of Ex

P2 Sasanam is doubtful and it is not proved thatPeethadhikaram was conferred on the plaintiff therefore issues No. 3 and 3 (a) are decided against the plaintiff" అనిముగించారు.

తాత్పర్యము

మూడవ సారాంశము: అచలఋషి రామడుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమమునకు. పొన్నాల రాజయ్య పీఠాధికారియున్ను బోధాధికారిన్ని అయి వున్నాడా? అయి వుంటే ఉపపీఠములు స్థాపించుటకున్ను గ్రంథములు అచ్చు వేయించుటకున్ను ఆయనకు హక్కు వున్నదా?

3 [a] సారాంశము. శాసనము నిజమైనదా? అది రాజయ్యకు యివ్వబడినదా?

యీ రెండు సారాంశములపైన వాది ప్రతివాదుల సాక్షి సాధనములను చర్చించి, చివరకు.

"Ex P 2 శాసనముయొక్క, నిజాయితీ. సాక్ష్యములను బట్టి చూడగా సందేహాస్పదముగా నున్నది. వాదికి పీఠాధికారం మీయబడినట్లు ఋజువు కాబడలేదు. కనుక 3, 3 (a) సారాంశములు వాదికి వ్యతిరేకముగా తీర్మానించడమైనది" అని ముగించారు.

4th Issue: Are plaintiffs exclusively entitled th the use of the name of Srimadachalarishi Ramadugu Sivarama Deekshita Gurupeetha RajayogaAshramam?

"From the evidence it is clear that there is no such thing as Peethadhikaram in this school of thought XXXXX It is a riligious Philosophy and every person has right to preach under the guru unless there is somebody who is aGuru and is in charge of that Matt etc and gets sole right of it. As it is decided in the previous issue there is nothing like Peethadhikaram in this school of thought. From the evidence it is not proved that the plff is exclusively entitled to use this name. Therefore this issue is decided against the plaintiff"

యిందుకు తాత్పర్యము,

4వ సారాంశము: (శ్రీ) మదచలపి రామదుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమము అను పేరుపయోగించుటకు వాదులకు మాత్రమే ప్రత్యేక హక్కు వున్నదా?

"యీ సాంప్రదాయ పద్ధతిలో పీఠాధికార మనునది వేరే లేదని సాక్ష్యమునుబట్టి స్పష్టము అయినది. ఆ మఠమునకు ప్రత్యేక హక్కులూ అధికారమూగల గురువు ఒకడు వుండి ఆతని ఆధీనములో ఆ మఠము వుండియుంటేతప్ప, యిది మత సంబంధమైన ఒక సిద్ధాంతము కనుక ప్రతివాడూ ఒక గురువు క్రింద ప్రబోధ చేసుకోవచ్చును. యీ సిద్ధాంతంలో "పీఠాధికారి" అనేదే లేదని వెనకటి సారాంశములో తీర్మానము అయినది. వాది ఒక్కడే ప్రత్యేకంగా యీ పేరుపయోగించుకొనుటకు హక్కుకల్గియున్నాడని సాక్ష్యమువల్ల ఋజువు కాలేదు. కనుక యీ సారాంశము వాదికి వ్యతిరేకముగా తీర్మానించడమైనది." అని తీర్పులో వ్రాసారు.

3. 4 సారాంశములు వాదికి వ్యతిరేకంగా తీర్మానింపబడి నవి కనుక యింజెంక్షన్ ఆర్డరు యిచ్చే ప్రశ్నే లేదు. అనితీర్మా నించి వాది దావా కొట్టివేయ బడెను. ప్రతివాదికి ఖర్చులు కూడా యివ్వబడెను.

II హైదరాబాద్ సిటీ సివిల్‌కోర్టు ఛీఫ్ జడ్జి కోర్టులో

సివిల్ అప్పీలు 61 of 1957

అప్పిలెంటు:- శ్రీమాన్ అచలఋషి రాముడుగు శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమము.

రెస్పాండెంటు:- అరిగె రామస్వామి

అప్పీలు విషయములు: కింది కోర్టులో తనకు ప్రతికూలం గా తీర్మానింపబడిన విషయములపై అనగా 3 to 6 సారాంశ ములపై వాదిచే అప్పీలు దాఖలు చేయబడ్డది. ప్రతివాదికి ప్రతికూలమైన విషయములపై అనగా 1, 2 సారాంశములపై ప్రతివాది క్రాసు అబ్జెక్షన్లు దాఖలు చేసియున్నాడు.

పర్యావసానం దీర్మానములు

క్రాసు అబ్జెక్షన్లు

Cross objections: "Issue No. 1· XXX He (Advocate for the respondant) contended that there was no resolution passed by the plff society authorising the president to file the suit XXX

Ex D 29 (a) is a resolution of the working committee members authorising the president Sri Dayananda Ponnala Rajayogi to institute and defend all civil matters etc. pertaining to the Society. The learned abvocate for the respondant contended that this resolution has not been properly proved. This resolution has been regularly marked as an exhibit withthe number D 29 (b) and is found in the minutes book Ex. P. 29 which has been marked on behalf of the plaintiffs. Ex D 29 (b) contains the signatures of varions members of the working committee. It does not appear as if there was any objection to the Ex D 29(b)being marked. XXX The learned advocate for the defendant contends that there was no resolution empovering the president plf, to file this suit in particular. No such resolution is necessary. Ex D 29 (b) read with Ex P 7 is sufficient to enable the president Pw, to file this suit.

The issues 1 & 2 were rightly decided by the larned District munsiff in favour of the plaintiffs. The points raised in cross objections are untenable. The cross objections deserve to be dismissed with costs."

తాత్పర్యము:- "1వ సారాంశము: XXX రెస్పాండెంటు తరపు అడ్వకేటుగారు, ప్రెసిడెంటుకు దావా చేయుటకు వాది సంఘంవారు అధికారమిస్తూ తీర్మానమేమీ ప్యాసుచేయలేదని వాదించినారు. XXXX సొసైటీకి సంబంధించిన అన్ని సివిలు వ్యవహారములలోను, దావాలు దాఖలుచేయుటకు పోరాడు

టకు అధ్యక్షుడైన దయానంద హనుమంత రాజయోగిగారికి అధికారమిస్తూ వర్కింగు కమిటి సభ్యులచే ప్యాసు కాబడిన తీర్మానము Ex P 29 (b) అయివున్నది. యీ తీర్మానము సరిగా ఋజువు కాలేదని ప్రతివాది (రెస్పాండెంటు) అడ్వకేటు వాదించినాడు. వాదితరపున Ex P 29గా మార్కు కాబడిన మినిట్స్ బుక్కులోయుండి యున్నదై, యీ తీర్మానం, క్రమ పద్ధతిగా Ex D 29 (b) అను సంఖ్యతో మార్కుచేయ బడినది. దీని దిగువను వర్కింగు కమిటీ సభ్యులు చాలామంది సంతకములు చేసియున్నారు. యిది యెగ్జిబిట్టుగా మార్కుచేయబడుటకు ఎట్టి ఆక్షేపణయున్నూ చేయబడినట్లున్ను కనబడదు. XXXX ప్రత్యేకంగా యీ దావాచేయుటకు ప్రెసిడెంటుకు అధికారంయిస్తూ తీర్మానం లేదని రెస్పాండెంటు యొక్క అడ్వొకేటుగారి వాదన. అట్టిప్రత్యేక తీర్మానముండవలసిన అవసరంలేదు. Ex D 29 (b) ని, Ex P 7తో కలిపి చదివితే యీదావా చేయుటకు ప్రెసిడెంటు అయిన Pw. 1.కు అధికారముండనుటకు చాలు.

వాదిపక్షంగా మునసబుగారు 1, 2 సాంగ్రాములపై తీర్పు యిచ్చుట సమంజసమే కాగిసు అబ్జెక్షనులలో చెప్పిన విషయములు సమర్థనీయములు కావు కనుక ఖర్చులతో క్రాసు అబ్జెక్షనులు కొట్టివేయడమైనది.” అని తీర్పులో వ్రాసినారు.

Issues 3 and 3 (a)

Para 11 page 3 of the printed Judgment.

The defendant has stated to the following effect. "...Hanumantha Rajayogi belonged to

Achala Sidhantam.... It was originally known as Omkara Pitham XXXX There is no such thing akin to Sankara pitham or Ramanuja pitham in our Sidhantam XX Till now no one has been entrusted with the sole powers of the Pithadhikari.

Para 12:-Beyond doubt there is an entity called a Peetham (ie) Sivarama Deekshita Pitham. It may be different in nature and character from Sankara Peetham or Ramanuja Peetham. But it is all the same a peetham or as Omkara Peetham also as stated by the defendant.

(ఈ రెండు పేరాల తాత్పర్యము) 3. 3 (a) సారాంశము.

11వ పేరా అచ్చు జడ్జిమెంటు 3వ పేజీ-

"ప్రతివాది ఈ దిగువ రీతిగా చెప్పెను......"హనుమంత రాజయోగి అచల సిద్ధాంతమునకు చెందినవాడు......... మొదట్లో అది ఓంకారపీఠమని తెలియబడు చుండెను. మా సిద్ధాంతంలో శంకర, రామానుజు పీఠములవంటిదేమీ లేదు. యింతవరకు ఏ వక్కరికీ, పీఠాధికారికుండే ప్రత్యేక అధికారములు, యివ్వబడలేదు. (అని ప్రతివాది చెప్పెను.)

12వ పేరా:- "పీఠం అనే వ్యవస్థ, అనగా శివరామ దీక్షిత పీఠం. నిస్సందేహంగా యున్నది. శంకర పీఠం లేక రామానుజ పీఠములకంటె స్వభావ స్వరూపములలో అది భిన్నంగావుంటే వుండవచ్చును. అయినను,ఏమైనా అదియును

ఒక పీఠమే. అది శివరామ దీక్షిత పీఠమనీ లేక ప్రతివాది చెప్పినట్లు ఓంకార పీఠమనికూడానున్ను అది పిలువబడుచూ వున్నది" [యివి జడ్జిగారి తీర్పులోని వాక్యాలు]

13th Para:- The defendant's case is as follows:
..."There is no such thing like Peethadhikaram in our Sidhantam. There is no such word in our Sidhantam."

14th Para:- The defendant attempted to depose in a manner consistent with the above contentions, but has completely failed in his attempt as seen from the following extracts from his evidence.

"But the word Peethadhikaram is used in practice. Just as I amd my Guru are Peethadhikaris,Sachidanandaswamy was also one such Peethadhikari ......The meaning of the word "Peethadhipa' is, the person having Bohadhikaram, just as I am one Pithadhikari. Hanumantha Rajayogi was also one. I am also Peethadhikari...'

Para 15 .... He has also admitted as follows::

.... I am saying this Guruparampara from the books. The names of the Gurus are written in the form of Namavali'. As the 'namavali' is in the shape of a slokam,it is uttered by us in our daily prayers ... The name of the

last Guru is added by his desciples after the demise of the last Guru....'

యింద్కు తాత్పర్యము

13వ పేరా:- ప్రతివాది వాదన యీదిగువ రీతిగాసున్నది "మా సిద్ధాంతంలో పీఠాధికారం వంటిదేమీలేదు. అటువంటి మాటయే మా సిద్ధాంతంలోలేదు. [అని ప్రతివాది చెప్పిన మాటలు]

15వ పేరా:- "పై వాదన కనుగుణ్యముగా ప్రతివాది వాఙ్మూల మిచ్చుటకు ప్రయత్నించెనుగాని. వాఙ్మూలము లోని యీదిగువ వాక్యములవల్ల ఆప్రయత్నంలో అతడు "సంపూర్ణం"గా విఫలుడయ్యెనని కనిపిస్తూనేయుంది...[యిది జడ్జిగారి తీర్పు వాక్యాలు]

"...కాని ఆచరణలో [వ్యవహారంలో] పీఠాధికారమనే యీమాట వుపయోగింపబడుతూ వుంది. నేనూ నాగురువూ పీఠాధికారులమైనట్లే సచ్చిదానందస్వామికూడా అటువంటి ఒక పీఠాధికారే!... 'పీఠాధిప' అంటే నేను ఒక పీఠాధికారినైనట్లే, బోధాధికారమున్నవాడు. అని అర్థము హనుమంత రాజయోగికూడా అటువంటివాడే. నేనుకూడా పీఠాధికారినే"

[యివి ప్రతివాది వాక్యాలు].

16 పే రా:- XXXXXX అతడీ విధముగా కూడా వప్పుకొన్నాడు.

"...యీ గురుపరంపరను నేను గ్రంథములనుండి చెప్పుచున్నాను. గురువుల పేర్లు నామావళిరూపంలో వ్రాయబడినవి ఈ నామావళి శ్లోకరూపములోనుండి మానిత్య ప్రార్థనలలో పఠింపబడుచున్నది... ఆఖరి గురువు పేరు ఆతడు చనిపోయిన అనంతరం అతని శిష్యులచే అందుచేర్చబడును.

(యివి ప్రతివాది వాక్యాలు)

16 Para: 'The defendant has deposed in effect that, apart from the Numerous Gurus and bodhadikaris, among the desciples of a Guru in the Guruparampara, there was one Guru (who has been referred to in some places by the defendant as 'main desciple' of his Guru), who was in the Guruparampara considered distinct and different, (unlike the other disciples) assigned a specially high place, so as to be included in the 'Guruparampara' and so as to have a verse included in his praise, in the namvali which had to be sung in daily prayer by all. The people of the cult including Bodhadhikari's like the defendant. The defendant has also admitted in several places that such Preeminent persons were called 'Peethadhikaris as well as Peethedhipas.

తాత్పర్యము

'ప్రతివాది సాక్ష్యముయొక్క పర్యవసాన మేమనగా గురువులను బోధాధికారులను అటుంచి, గురుపరంపరలోని యొక గురువుయొక్క శిష్యులలో యితర శిష్యులవలెగాక, ప్రత్యేకత

గల్గి విశిష్టమైన ఉన్నతస్థాన మొసంగబడిన ప్రధాన శిష్యుడు, గురుపరంపరలో చేర్చదగినవాడు సాంప్రదాయకులందరిచేతను మాత్రమేగాక ప్రతివాదివంటి బోధాధికారులచేత సహితం నిత్యప్రార్థనలలో తన పేరుతో చదువబడే స్తోత్రశ్లోకమును నామావళిలో చేర్చదగిన వాడొకడుంటూవుండెను. అటువంటి ఉన్నతస్థాయి వారిని పీఠాధికారియనీ, లేక పీఠాధిపయనీ, పిలుతురు, అని ప్రతివాది పలుచోట్ల తనసాక్ష్యంలో వప్పుకున్నాడు

(యివి జడ్జిగారి తీర్పులోని వాక్యాలు)

Para 18: The defendant has deposed as follows:

'Sivarama Deekshithulu was not the 'Peethadhipati' but we were only calling that way because he has got a sidhantam in Telugu. Similarly his sucessors, including me are styled Peethadhipa, Ponnala Rajayogi is a Peethadhipa. Similarly all other persons who have Bodhadhikaram....'

ప్రతివాది ఈదిగువ రీతిని సాక్ష్యమిచ్చెను.

ఇం దు తా త్ప ర్య ము

18 పే రా:- 'శివరామ దీక్షితులు పీఠాధిపతులుగారు తెలుగులో ఆయనకొక సిద్ధాంతముండుటచే ఆయనను మేమట్లు పిలుచుచున్నాము. ఆ విధంగానే ఆయన తర్వాత వచ్చిన వారందరూ, నాతోసహా 'పీఠాధిప' అని పేర్కొనబడుచున్నారు. పొన్నాల రాజయోగి ఒక పీఠాధిప అదే విధంగా

బోధాధికారముగల వ్యక్తులందరున్నూ

(ఇవి ప్రతివాది సాక్ష్యములోని వాక్యాలు)

Para 19: In spite of the numerons discrepancies, the evidence of the defendant is substantially in agreement with the evidence of *P*ws to the following effect: There was a Guruparampara wth the Namavali Persons in this parampara occupied a pr eminent position in the Peetham distinct from and superior to all other Gurus, so as to be like a pontiff or supreme or paramount Guru and a t p l ader of the cult such person was called Peethadhikari or Peethadhipa and treated as possessingPeethadhikaram

యిందుకు తాత్పర్యము

19వ పే రా.- 'ప్రతివాది సాక్ష్యములో అనేక పరస్పర విరుద్ధ వాక్యము లున్నప్పటికీ ఆయన సాక్ష్యము ఈ దిగువ వుదహరించిన విషయంలో వాది తరపున యివ్వబడిన సాక్ష్యముతో చాలావరకు ఏకీభవిస్తూయున్నది. నామావళిగలయొక గురుపరంపరయున్నది. ఈ పరంపరలోని వ్యక్తులు యీ పీఠమునందు ఉన్న తమగు ఒక విశిష్ట స్థానమలంకరించి యుండిరి. యితర గురువులందరికంటె అట్టివారు ఉన్నత స్థాయిలోనుండి ఒక ప్రత్యేక విశిష్టస్థాన మలంకరించి సాంప్రదాయ మంతటికీ నాయకులై పాలించె ఆధిపత్యము గలవారుXXXX అట్టివ్యక్తియే పీఠాధికారి అని లేక పీఠాధిప యని పిలువబడు చుండెను.

[జడ్జిగారి తీర్పు వాక్యాలు]

Para 21... If the defendants general intention (viz,that there was no sampradayam of Peethadhikaram and Peethadhikari in the cult) were true, there could be no one guru (such as admitted by him), who occupied a supreme position and was preeminent in the cult, and unchallenged leader (the position was occupied generally by one at a time and rarely by two at a time) with a place in the guruparampara a verse in the 'Namavali' in his name and denomination of Pethadhikari in publications of the cult. It is clear that there was a system of Pithadhi karam with the position occupied mostly by one person called Pithadhikari and on some exceptional occasions by two persons jointly.

యిందుకు తాత్పర్యము

21వ పేరాలో:- ప్రతివాది ఉద్దేశము ప్రకారం పీఠాధికారం, పీఠాధికారి యనునవి యీ సంప్రదాయమునందు లేనేలేవు అనేమాట నిజమే అయితే గురుపరంపరలో నొక స్థానమున్ను, నామావళి శ్లోకమున్నూ, ప్రచురణ గ్రంథములలో పీఠాధికారియను పేరున్నుగల ఏవున్నతస్థాయి గురువు, లేక ప్రధాన నాయకుడు అనువాడు ఉండనే కూడదుగదా! పీఠాధికారమనేది యీ క్షేత్రంలో తప్పకుండా కలదు, అనిన్ని సామాన్యంగా ఒకడుగాని, అప్పుడప్పుడు యిరువురుగాని ఆపదవిని అలంకరిస్తూ వున్నట్లున్ను చాలా స్పష్టమగుచున్నది.

(జడ్జిగారి తీర్పు వాక్యాలు)

7వ పేజీ 6వ లైను వద్దనుంచి.

Qnestion: What is the principle or Sampradayam adopted in fixing the successor garu. Is it by election, nomination or any other principle.?

Answer:- The principle is that the guru confers Adhikaram on certain desciples equaly and such desciples have right to confer Adhikaram on their desciples. There is nothing in writing to the effect in the books. But it is the practice. Adhikaram is given in writing By such adhikaram a desciple gets equal powers in relation to other desciples but he is not equal to his Guru, After Guru's death, this desciple does not get better rights than what he originally had

This answer does not successfully explain as to how there was a Guruparampara and how at any time there was one supr me guru (and at some times as an exception two brackettled together), and how he became a supreme guru after an erlier supreme guru. If the defendants answer referred to above were correct, then the system of Gurupurampara and namavali could not exist and there should show an ever widening circle of many gurus at a time with out any one being held as supreme leader and included in the Parampara and immostalised and praised in daily prayers by inclusion of slokam in the Namavali which was sung by all the members of the cult.

యిందుకు తాత్పర్యము

7వ పేజీలో:- (ప్రతివాదికి వేసిన ప్రశ్న)

ప్రశ్న:- అనంతర గురువును నిర్ణయించుటలో అనుసరించుటకు యీ సాంప్రదాయంలో సూత్రమేమి? అది యెలెక్షన్ వలననా, నామినేషను వలననా? మరియేయితర సూత్రరీత్యానైనానా?

ప్రతివాది జవాబు:- ఆ సూత్రమేమనగా - కొందరి శిష్యులకు గురువు అధికారమును సమానంగా కలుగ చేయును. అట్టి శిష్యులు తమ శిష్యులకు అధికారమొసంగుటకు హక్కు గలిగియుందురు, గ్రంధములలో వ్రాతమూలంగా యిందుకు ప్రమాణ మేమీలేదు. కాని అదే ఆచారము, అధికారము వ్రాత మూలంగా యివ్వబడుతుంది. ఆ అధికారంవల్ల ఒక శిష్యుడు యితర శిష్యులతో సంబంధించినంతవరకు సమాన హక్కులు పొందునుగాని తన గురువుతో మాత్రం సమానుడుకాడు. ఆగురువు అనంతరం, యీ శిష్యుడు అదివరకు తనకుండే హక్కులకంటె ఎక్కువ హక్కులు పొంద జాలడు.

[యింతవరకు యివి ప్రతివాది సాక్ష్యంలో వాక్యాలు]

“గురుపరంపర ఒకటున్నది. ఎప్పుడున్ను ఒక ముఖ్యగురువు [గురువులకు పెద్ద] ఉంటూ వుండెను. లేక ఒకప్పుడు యిద్దరు ముఖ్య గురువులు ఉంటూవచ్చిరి. ఒకముఖ్యగురువు అనంతరం

మరియొకరు ముఖ్యగురువగు చుండెను;" అనే విషయములు ఎట్లా సాధ్యమో ప్రతివాదిచ్చిన పై జవాబు వివరించలేక పోయెను, ప్రతివాదిచ్చిన జవాబే నిజమైతే. గురుపరంపర, నామావళి యనేవే లేకుండా వుండవలె, సంఘ సభ్యులందరి చేతను నిత్యప్రార్థనలలో పఠింపబడే నామావళిలో చేర్చబడిన శ్లోకమునందు అమరత్వం చెందింపబడిన పేరుగల ముఖ్యనాయకుడు అనేవాడు ఏప్పుడూ లేకుండాపోవలె. అంతకంతకు విస్తృతమై అసంఖ్యాకంగా పెరిగిపోతూ నాయకుడు అనేవాడు లేని గురువుల గుంపు తయారుకావలె.

(యివి జడ్జిగారి తీర్పు వాక్యాలు)

Page 8- From line 9- He (deft) has also stated as follows:- "In our Sampradayam as for as I know the procedure regarding the conferring of peethadhikaram rights and handing over the books to any particular person is unknown...' This statement has been made by the defendant guardedly. It implies that it is not impossible that there was a procedure for conferringPeethadhikaram, though the deft. did not (personally) know about it. So the evidence on the side of the plff. That Peethadhikaram could be validly conferred by one Peethadhikari guru on his one particular desciple by document like Ex P2 is not definitely contradicted or disproved. It is acceptable. I accept the contention on behalf of the plaintiff that peethadhikaram could be validly conferred in writing by a document, by the reigning Peethadhikari

in power, to one of the desciples, thereby validly making the latter a Peethadhikari.

8వ పేజీ 9వ లైను నుంచి:- ప్రతివాది యింకనూ యీ విధంగా చెప్పెను. ఏవక్కరికైనా పీఠాధికారపు హక్కులు యిచ్చే పద్ధతిగాని గ్రంథము లాతనికి వప్పచెప్పే పద్ధతిగాని నేనెరిగి యున్నంత వరకు మా సాంప్రదాయంలో లేదు' యీ వాక్యము ప్రతివాది ప్రయత్న పూర్వకంగా బహుజాగ్రతతో చెప్పెను ప్రతివాదికి స్వయంగా తెలియక పోయినప్పటికి పీఠాధికారమిచ్చే విధానమొకటి యుండుట అసంభవము కాదని యీ జవాబులో ప్రతివాది చెప్పినట్లే అగుచున్నది. కనుక ఒక పీఠాధికారి తన ముఖ్య శిష్యునికి Ex P 2 వంటి దస్తావేజు రీత్యా పీఠాధికారిహక్కు సంక్రమింప చేయవచ్చును. అను వాదితరపు సాక్ష్యములు ఖచ్చితంగా ఎదుర్కొనబడలేదు లేక పూర్వ పక్షమున్నూ చేయబడలేదు. కనుక అది అంగీకరించదగినదే పీఠాధికారి హక్కులతో పీఠమును పాలించుచున్న పీఠాధికారి తన శిష్యులలో నొకనకి సక్రమంగా లిఖితరూపమగు నొక పత్రముద్వారా పీఠాధికారం సంక్రమింప చేయవచ్చుననీ, ఆ విధంగా ఆ శిష్యుని సక్రమమైన పీఠాధికారిని చేయవచ్చుననీ వాది చేసిన వాదనమును నేను అంగీకరిస్తూ యున్నాను. [యివి జడ్జిగారి తీర్పు వాక్యాలు]

Para 30: I do not consider it necessary to go into further details of the elaborate evidence. What I have discussed above is sufficient to show that the finding of the learned District

Munsiff that the guruimness of Ex P 2 is doubtful and that the conferring of Peethadhikaram on Pw, 1 has not been proved cannot be untenable. I agree with him and confirm the finding.

యింద్కు తాత్పర్యము

30వ పేరా:- విస్తారంగానున్న సాక్ష్యముయొక్క వివరము లోకివెళ్ళి విమర్శించుట అవసరమని నేను తలంచను. Ex P2 యొక్క నిజాయితీ సందేహాస్పదంగా యున్నట్లున్ను వాదితర్పు మొదటి సాక్షికి పీఠాధికారమీయబడినట్లు ఋజువుకాలేదనిన్ని డిస్ట్రిక్టు మునసబుగారు చేసిన తీర్మానములు సమర్థనీయములు కావని చెప్పడానికి వీలులేదని చూపుటకు పైన నేను గావించిన చర్చ సరిపోతుంది. ఆతీర్మానములతో నేను ఏకీభవిస్తున్నాను

Line 44 page 12:- In the result, I agree with the findings of the learned District Munsiff on on, issues 4 & 5. On issue no, 6. I find that the plaintiffs are not entitled to any relief.

I dismiss the appeal with costs. I also dismiss the cross objections with costs,

తాత్పర్యము

12వ పేజీ 44వ లైనునుంచి:- ఫలితార్థంగా 4.5 సారాంశములపై డిస్ట్రిక్టు మునసబుగారిచ్చిన తీర్పులతో నేను ఏకీభవించుచున్నాను. 6వ సారాంశముపైన వాదికి ఎట్టి పరిహారం పొందుటకు హక్కులేదని నిర్ణయిస్తున్నాను.

యీ అప్పీలు ఖర్చులతో డిస్మిస్ చేసువున్నాను.

క్రాసు అబ్జెక్షనులుకూడా ఖర్చులతో కొట్టివేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో

S. A. No. 100/60 — ది 11-7-63

(వాది) (అప్పిలెంటు)

(ప్రతివాది) రెస్పాండెంటు

తీర్పు ముఖ్యాంశములు

1. One of the important charce teristics of this religious body is that it has a guru known as Peethadhikari who has the power to nomeinate his Successors.

2. There is absolutely no doubt that the plaintiff is a desciple of this Rajayogi and has got Bodhadikaram document.

3. That a Pithadhikari is the head of the Mutt cannot be denied and it has been so held by both the courts.

4. The respondant himself claimed to be also the Bodhadhikari. But in his evidence the defendant Dw, considered Bodhidhikaram as equivalant to Peethadhikaram and consequently he thought that he was the Peethadhikari also.

5. **A**s such the concurrent findings of fact arrived at by the court below can not be disturbed This second appeal is a accordingly dismissed with costs.

యిందుకు తాత్పర్యము

1. ఈ మత సంస్థయొక్క ముఖ్యమైన లక్షణములలో ఒకటేమంటే, తన అనంతరపు పీఠాధికారిని నామినేటు చేయుటకు అధికారముగల ఒక పీఠాధికారి యుండును.

2. ఈ [హనుమంత] రాజయోగిగారికి వాది శిష్యుడైయుండుటలోను వాదికి బోధాధికార పత్రముంచుటలోను,ఎంత మాత్రం సందేహంలేదు,

3. ఈ మఠమునకు పీఠాధికారి అనే అధిపతి వుండును అనే విషయం కాదనటానికి వీలులేదు. రెండుకోర్టులున్నూ ఆవిధంగానే తీర్మానించెను.

4. రెస్పాండెంటుకూడా బోధాధికారినన్నే చెప్పినాడు. కాని తనసాక్ష్యములో బోధాధికారము పీఠాధికారముతో సమానమను కొన్నాడు. కనుకనే తానుకూడా పీఠాధికారినే అని తలంచెను.

5. కనుక ఫ్యాక్ట్సు విషయంలో ఏకాభిప్రాయమునకు వచ్చిన దిగువ కోర్టుల తీర్మానం మార్చడానికి వీలులేదు. కనుక యీ రెండవ అప్పీలు ఖర్చులతో కొట్టివేయడమైనది.

పై మూడు కోర్టుల తీర్పులున్ను 18 19 పేజీలలో పొందు పరచిన వాది ప్రతివాదుల వాదనలున్ను విమర్శించినచో వాది యగు (శ్రీ) మదచలఋషి రామదుగు శివరామ దీక్షిత గురు పీఠ రాజయోగాశ్రమమునకే జయము కలిగినదో, లేక ప్రతి వాదియగు అరిగె రామస్వామిగారికే జయము కలిగినదో పాఠ కులకే విశదము కాగలదు.

ప్రతివాది వాదనాంశములు, 19వ పేజీలో చూపబడిన 1 లగాయితు 11 వాంశములలో 1, 2. 3, 6, 7, 9, 11 వాంశములపై ప్రతివాది పూర్తిగా పరాజయను పొందినారు. మిగతా వాంశములపైనైనా అసందిగ్ధంగా జయముపొందలేదు

వాది తరపున చేయబడిన 18 పేజీలోని వాదనాంశములు 1 లగాయితు 7గా పేర్కొనబడిన వాదాంశములలో 1,2,3,4.6.7 వాంశములపై వాదికే విజయము చేకూరినది. 5వ వాదనాంశమొక్క దానిని మాత్రం, వాది తరపునదావా గ్రంధము నడిపిన దయానంద పొన్నాల రాజయోగిగారు ఋజువు చేయలేకపోయిరి. అని న్యాయాధిపతులభిప్రాయ పడి నారు. ఐననూ, పీఠము పీఠాధిపత్యము, పీఠాధిపతుల అధికా ములు, ఆయన అధికారములో భోధాధికారులుండుట, ఆబో దాధికారులు బోధించే శిష్యమండలి యుండుట యిత్యాది విషయము లన్నియు ఈ సాంప్రదాయకములో కలవని సిటీ సివిల్‌కోర్టు ఛీఫ్ జడ్డిగారు అంగీకరించినారు. వారి తీర్పును ఏ విషయంలోనూ పూర్వపక్షం చేయకుండా హైకోర్టువారు ఆమోదించియున్నారు. ఐతే ప్రస్తుతంకూడా పీఠాధిపతి

ఒకరుండాలికదా! ప్రతివాది తాను పీఠాధిపతినని అనలేదు. అథవా మరొకరినైనా పీఠాధిపతిగా పేర్కొనలేదు [సంపూర్తిగా ఋజువు అయినా, కాకపోయినా] శ్రీ దయానంద పాన్నాల రాజయోగిగారే ప్రస్తుత పీఠాధిపతి అని అందరూ అంగీకరించినారు. వారి ఆధిపత్యములలో మొత్తం 14, 15 ఉపపీఠములను ఆంధ్రప్రదేశ్ నలుమూలలా స్థాపించి పీఠపరిశుద్ధతను కాపాడుచూ బహిరంగ సభలలో శ్రీ శివరామదీక్షిత దివ్య సందేశములను లోకమునకు చాటుచూ పలువురు బోధాధికారులు నిస్వార్థముగ లోకసేవచేయుచు పీఠాభ్యుదయమునకై కృషిసల్పుచున్నారు. పీఠగ్రంథములు ముద్రణ వెంబడి ముద్రణలు జరుగుచూ భక్తమండలి కరకమలములను అలంకరించుచున్నవి. "ఈసాంప్రదాయక ప్రబోధము యింత వేదోపనిషత్ సమ్మతంగా యున్నదా", అని పండితలోకము నివ్వెరపోవుచున్నది. యీ పరిపూర్ణబోధ సిద్ధాంతములయెడ మతాంతరులు సహితం పూజ్యభావమును ప్రదర్శించుచున్నారు ఇదంతయు పీఠాధిపతులగు అచలఋషి శ్రీ దయానంద పాన్నాల రాజయోగీంద్రులవారియొక్క వారిపాలనలోయున్న బోధాధికారులయొక్కయు నిరంతర కృషిఫలితమే అని చెప్పక తప్పదు. పీఠాధిపత్యమువారికి ప్రసాదింపబడిన విషయము కోర్టులో ఋజువు కాకపోయిన పోవుగాక! అంతమాత్రముచేత వారి పీఠాధిపత్యమునకెట్టిలోపమున్నూ లేదు. పంచాంగములు అబద్ధమైతే నక్షత్రములబద్ధములవుతవా? ప్రత్యక్షంగా దేవుణ్ని చూపించలేనంత మాత్రమున దేవునిఆస్తిక్యతకెట్టిలోపము లేదుగదా!

"నేను పీఠాధిపతిని" 'నేను పీఠాధిపతిని అంటూ' యిద్దరు గాని యింకా యెక్కువమందిగాని వాదిస్తూవున్న సందర్భంలో ఒకరు పీఠాధిపతిని అని ఋజువుపర్చ జాలకపోయినచో ఆయన పీఠాధికారి కాదు మిగిలినవారిలో ఎవరోఅయివుండాలి అని అనుకోవచ్చును. ఖచ్చితంగా ఋజువుపర్చనివారు పీఠాధికారి కాదు. అని నిర్ణయించవచ్చును. ప్రస్తుతవిషయం అట్టిదికాదు. పీఠాధిపత్యమును పొందితినని దయానంద పొన్నాల రాజయోగి గారు ఋజువుపర్చలేకపోయిరి, అని అన్నారేగాని ఆయన పీఠాధిపతికాదు అని ఖచ్చితంగా ఎక్కడా ఎవరూ ఏతీర్పులోనూ అనలేదు. ఐనప్పటికీ "స్వకల్పిత పీఠాధిపత్యమునకు అవజయము" అను శీర్షికతో నెం 6381 కుమ్మరిగూడెం. శికిందాబాదువారు తమ చిన్న పుస్తకం ప్రకటించుట చాలా సాహసము. "దయానంద పొన్నాల రాజయోగిగారు పీఠాధిపతికాదు. నేను పీఠాధిపతిని అని మరొకరు ముందుకువచ్చి కోర్టులో స్థిరపరచుకొనేవరకూ శ్రీదయానంద పొన్నాల రాజయోగిగారిదే పీఠాధిపత్యం.

ఇది యిద్దరు వ్యక్తుల మధ్య జరిగిన పోరాటమని అనుకుంటే, అది పొరపాటే అవుతుంది. పీఠముయొక్క పవిత్రత ను కాపాడుటకై పీఠఔన్నత్యమును సాధించుటకై సాగించబడిన, యింకనూ సాగించబడుచున్న ఒక మహాయజ్ఞములో యిదియొక భాగం మాత్రమే. శ్రీమదచలఋషి రామదుగు

శివరామ దీక్షిత గురుపీఠ అభ్యుదయ పరంపరలలో యిదియొక ప్రధాన ఘట్టమని గుర్తించ కోరుచున్నాము.

జై శ్రీమదచలఋషి దయానంద పౌన్నాల రాజయోగి సద్గురు ప్రభు మహారాజ్ కీ జై!

జై శ్రీమదచలఋషి రామడుగు శివరామదీక్షితగురు పీఠ రాజయోగాశ్రమమునకు జై!!

ఇట్లు,

శ్రీ మదచలఋషి రామడుగు శివరామ దీక్షిత
గురుపీఠ రాజయోగాశ్రమ శిష్యమండలి.
సికింద్రాబాద్.

ది 2-10-1963 (శోభ
కృన్నామ సం॥ర
అధిక ఆశ్వయుజ శుద్ధ
పూర్ణిమా బుధవారం)

శ్రీ సద్గురుభ్యోన్నమః

కం॥ "గురుని కపరాధియగునా
నరనాథుని ద్రుపదునొంచు నరునివిధమునన్
ధర సచ్ఛిష్యవరుడు తన
గురు శత్రుని చేతనైతె గొబ్బన నొంచదగున్॥"
(శ్రీ భాగవతుల కృష్ణదేశికులవారు)

ప్రవేశం: సూర్యారావు, రామారావు చెరియొక వైపునుంచి

సూర్యం:- ఏమోయ్ రామం, అట్లావున్నావేం?
రామా:- ఏం చెప్పమంటావ్? 'స్వకల్పిత పీఠాధిపత్యానికప జయం' అంటూ ఒకరూ, "నిజం తెలుసుకోండి" అని మరొకరూ, వాదులాడుతూంటే మధ్య మాబోటి వాళ్లం అయోమయమై పోతున్నాం అంటేనమ్ము.
సూర్య:- ఓహో అదా! ఆవిషయాలన్నీ నాకు తెలుసు, కావలిస్తే అడుగు ఒక్కొక్కటే చెపుతా.
రామా:- అసలు యీసాంప్రదాయంలో పీఠమంటూ ఒకటుందా లేదా?
సూర్యం:- ఆహా, నిస్సందేహంగా వుంది. యీ తగాదాల పూర్వం అచ్చుఅయిన గ్రంథాలు చూసినా పీఠంయుండినట్లూ, గురుపరంపరలోని మహాపురుషులు పీఠాధిపత్యం వహించినట్లూ స్పష్టమవుతూనేవుంది.

రామం:- అయితే యిక పీఠాధిపత్యం స్వకల్పిత మెట్లవుతుంది? ఆదినుంచీ పీఠమూ, పీఠాధిపత్యమూ వుంటూండగా స్వకల్పితం పరకల్పితం అనేమాటల కర్థమేమన్నా వుందా?

సూర్యం:- ఆచ్ఛా! సరిగా గుర్తించావు

రామం:- మరి అయితే పీఠమేలేదనీ, పీఠాధిపతి అంటూఅసలే లేడనీ, పూర్ణానందులవారు మొండిగా వాదించి ఎందు కంత ఘోర అసత్యాలకు పాల్పడ్డారు! "కుక్కను పులి అన్నంత మాత్రాన అది పులి అవుతుందా? అట్లాగే పూర్ణానంద అని బిరుదిచ్చినంతమాత్రాన, గోముఖవ్యాఘ్రం లాంటి మానవులకు పూర్ణానంద పదవి లభిస్తుందా? కామక్రోధాదులు, దుష్కర్మలు, విడచి, నిందాస్తుతుల కతీతుడైన వానికే ఆబిరుదు చెల్లుతుంది." అంటూ కందార్థంకూడా వ్రాసుకున్నారే ఆయన!

సూర్యం.- అసత్యాలైతేనేం? పాపపుణ్యాలు ఎరుకను విడచిన తాపసోత్తముల నంటవని (శ్రీ) బాగవతుల కృష్ణదాసు గారన్నారు.

రామం:- ఒహో! ఐతే వీరంతా ఎరుకను విడచిన తాపసోత్తములేనన్న మాట!

సూర్యం:-ఆ ఎరుక యేమో, ఏమివిడిచారో వారికే తెలియాలి కాని అల్పబోధ పరాయణులు చెప్పకొనే వింతవాక్య మొకటుందోయ్ ఏమంటే, ఉపదేశం పొందిన రోజున

సూచనతోనే మాకు ఎరుక పోయింది. మేమచలపూర్ణులం అశరీరులం' అని చెప్పుకుంటూ వుంటారు

రామం:- యింకేం? మొత్తం శిష్యమండలితోసహా అంతా ఎరుక విడచిన తాపసులేనన్నమాట.

సూర్యం:- అన్నమాటే, యింకేమనుకున్నావు మరి?

రామం:- ఓహో యిటువంటి ప్రగల్భాలు వినేకాబోలు యిటువంటి అచలపూర్ణులందరినీ ఎక్కడ కనుబడితే అక్కడ పాములనుకొట్టి చంపినట్లు; చంపినా ఏమీపాపం లేదంటూ ఒకరూ, యిది తాయిగండమతం [తల్లికి మగని మతం] అని యింకొకరూ గ్రంథాలుకూడా వ్రాసినారు

సూర్యం:- తప్పులేదు వారు వ్రాసారంటే ఎందుచేతనంటే

కం॥ నిజగురుబోధ నెరుంగక
గుజ గుజ శిష్యులకు చెప్పు గురువుల బోధల్
భుజగ విషోపము మగుసుమి.
సుజనౌఘము మెచ్చదట్టి సుద్దినిపట్టీ॥

ఇట్టి అవకతవక సిద్ధాంతాలను రూపుమాపి. పరిశుద్ధ ప్రబోధను వున్నదున్నట్లుగా ప్రచారంచేయుటకే ప్రస్తుత పీఠాధిపతి శ్రీదయానంద పొన్నాల రాజయోగీంద్రులవారు, యీ పీఠమును రిజిష్టరు చేయించి నియమావళి నేర్పరచి, నిజప్రబోధమును ప్రచారం చేస్తూ వున్నారు.

రామం:- ప్రస్తుత పీఠాధిపతులంటున్నావ్ వీరుపీఠాధిపతులేనా

సూర్యః- ఆహా నిస్సంశయంగ శ్రీదయానంద పూర్ణానందరాజ యోగిగారే పీఠాధిపతులు వీరు కాకపోతే యింకెవరో చెప్పు చూతాం.

రామం:-వీరు పీఠాధిపతులు కారని కోర్టువారు తీర్పుఇవ్వలేదా?

సూర్యం.- అబ్బే! ఎక్కడా. ఏకోర్టు, అట్టితీర్పు యివ్వనేలేదు. వెంకటేశ్వరావధూతగారు వీరికి పీఠాధిపత్యం ఇచ్చిన విషయం వీరు తృప్తికరంగా రుజువు చేయలేదన్నారు. అంతే.

రామం:- మరి దానిఅర్థం వీరు పీఠాధిపతులు కారనేకా।

సూర్యం:- కాదు, కాదు వీరు పీఠాధిపతులు కావచ్చు ఆవిధంగా వ్యవహరిస్తూనూ వుండొచ్చు పీఠపరిరక్షణ చేసుకొనియుండవచ్చు. గ్రంథముద్రణాదికములు ఉపపీఠ స్థాపనములు చేస్తూను వుండవొచ్చు కాని వెంకటేశ్వరావధూతగారు పీఠాధిపత్య మిచ్చినట్లు తగిన సాక్ష్యం మాత్రం కొరతగావుంది అని అర్థం. తెలిసిందా?

రామం:- యిపుడర్థమైంది. సాక్ష్యం కొరతగా వున్నంత మాత్రంచేత ఆయన పీఠాధిపతి కాకుండాపోరు పంచాంగాలు లేకుంటే నక్షత్రాలు లేకుండా పోతాయా?

సూర్యం:- అంతేకాదు, రాజు లేనిరాష్ట్రం ఎక్కడేనా ఉంటుందా? పీఠాధిపతిలేని పీఠం వుంటుందా? పోనీ యింకెవ

రేనా నేనే క్షత్రాధిపతి ననేవాడున్నాడా అంటే అదీ లేదే?

రామం – అది సరేలే, కాని పొన్నాల రాజయోగిగారు రాగి రేకును సృష్టించినారంటూ పిచ్చిపిచ్చిగా ఏదో వ్రాసేడే సి. వి. గుప్త అనే ఆయన ఎవరోగాని!

సూర్యం- ప్రతిపక్షంలో ఆయనకూడా ఒక మహానాయకుడు పొన్నాల రాజయోగిగారు పెట్టిన క్రిమినలు కేసులో 5వ ముద్దాయి. కొద్దిలో అప్పుడు శిక్షతప్పిందిలే! అందుకని మళ్లీ అవాకులూ చవాకులూ వ్రాయటం ప్రారంభించాడు.

రామం- అయితే రాగిరేకు సృష్టింప బడినదని డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు కోర్టులో తీర్మానం అయిందట!

సూర్యం- ఆయన ఇచ్చిన తీర్పు శుద్ధతప్పు అని సెషన్సు కోర్టు వారు దానిని రద్దు పరచి కేసు పునర్విచారణ చేయమన్నారుగా! ఇంకా ఆతీర్పులోని ఏదో మాటను పట్టుకుని వేళ్ళాడటం కేవలం చచ్చినవాని సహాయం అపేక్షించినట్లే.

రామం- ఆతీర్పు రద్దయినదని తెలియక అట్లా వ్రాసేడేమో!

సూర్యం- అదేంకాదు. అది కేవలం స్వభావం. ఎట్లాగంటే

కం॥ అందరిని పొగడుచుందురు.

కొందరు దుర్మార్గవృత్తి కుటిల జనంబుల్

ఎందరి నొగిచ్చి కరచుచు
మందలవలె కోతులుండు మాడ్కినిసుత్రా!

రామం:- ఐతే వారాల కుమారస్వామిగారు విజ్ఞాపనంటూ, రెండు పేజీలు వ్రాసేడేకాని ఆయన గురువుగారిని గురించి రాజయోగి విజయంలో పొరపాటుగా వ్రాయబడ్డదేమో? అదిమాత్రం చెప్పడేం?

సూర్యం:- అదే తమాషామరి! తనకూ తనగురువుగారికీ, ఏదో తీరని అన్యాయం జరిగిపోయిందని పాఠకలోకం భావించాలి అని కాబోలు ఆయన ఉద్దేశం? లేనితప్పు తనే రాజయోగి విజయంలో వెతుకుతున్నాడు. గనుక ఆయన ఎత్తివ్రాసుకొన్న కందార్థం ఆయనకే బలేగా అన్వయిస్తుంది.

రామం:- బాగాచెప్పేవు. ఆగుత్తపు రవిక యెక్కడ గుచ్చుకుందోపాపం! చెబితేగాని ఎవరికేనా ఎట్లా తెలుస్తుంది? అదిసరేకాని "సత్యమేవజయతే" 'అహంకారమునకు నాశనము గలదు' అంటూ నైతిక సిద్ధాంతాలు ఏకరువు పెట్టి అంతటితో ఆగక దీక్షితీయ సిద్ధాంతాలుకూడా వ్రాసుకొచ్చినారే!

సూర్యం:- సిద్ధాంతాలు ఏకరుపెట్టడానికేమిభాగ్యం? అవి ఏకరువు పెట్టడంకూడా అహంకారమేసుమా! అన్నారు దీక్షితులవారు 'అబద్ధం అనేది అహంకారమే. నిబద్ధి అనేది అహంకారమే. అహంకారం వల్లనేవ్యవహారము'

కనుక "సత్యమే వజయతే" అన్నదీ అహంకారమే అహంకారమునకు నాశనం కలదన్నదీ అహంకారమే. నిర్ణయమే మహాపాపం అన్నారుపెద్దలు. కృష్ణదాసుగా రేమన్నారంటే 'ఏ నిర్ణయమును సేయడు. నేననని మహాత్ముడెపుడు నేననువాడే నానావిధాల వదరును నేనను తనవంటి వారినెప్పుడు గనినన్" కనుక అసలా గ్రంథము ప్రకటించడం అహంకారం వల్లనేకా!

రామం- తప్పకుండాను కాని ప్రతిపక్షంవారు తన్నుదూషించినా భూషించినా వూరుకోవాలికాని ఎందుకయ్యా పొన్నాల రాజయోగిగారు యింతగ్రంథం పెంచేరు?

సూర్యం-తనను దూషించడమేకాదు, పీఠమునకూ పీఠధర్మమునకూ హానితలపెట్టారు. కనుక ధర్మసంస్థాపనార్థం లోకసంగ్రహార్థం, చర్యలు తీసుకోవలసి వచ్చిందిపైగా దీక్షితీయం ప్రథమ భాగంలోని అహంకార నిరసన ప్రకరణంలో ఏమన్నారోచూడు, 'కొట్టితే కొట్టక తిట్టితే తిట్టక ఒకరిని అడుగక యుండునట్టి పెద్దలు యుక్తిలేనివారు ఒకటి కొట్టితే పదికొట్టేవారు ఒకటి తిట్టితే పదితిట్టేవారు యుక్తిగలవారు దుర్మార్గులచేత బాధపడనివారు ఏలాగనగా దున్న, శునకము సర్పము, గాడిద, తేలు యివి మొదలైనవి పరులకపకారంచేయును అపుడు సన్మార్గులైనవారు వూరకే వుండరుగదా! ఊరకున్న ఎడల బాధాకరములు. తనకు బాధకరమేగాకుండా యితరులకున్నూ బాధాకరమే. కనుక సన్మార్గులై

ననూ దుర్మార్గుల బాధ కోర్వజాలరు. కావున జ్ఞాను లున్నా, అజ్ఞానులకు అజ్ఞానులవలెనే కనబడుచున్నారు'

రామం-పోతే. యిక పూర్ణానందులవారి కందార్థాలుచూడాలి! ఓహోహో! ఏం కవిత్వంరాబాబూ? ఛందస్సు, వ్యాక రణం, గణయతిప్రాసలు, భాష, భావము, ఒకటేమిటి ఏది చూద్దామన్నా, అబ్బా! శోకునస్తుందంటేనమ్మ! వ్రాయదలచుకొన్నది వచనంలో వ్రాస్తే ఏంపుట్టిమునిగి పోతుందో? వెనుకటికి ఎవడో అన్నాడట-ప్రాసకోసం ఏడిశానే కూసుముండా అని అలావుందీ కవిత్వం. కందంవ్రాస్తే కవి, కందార్థంవ్రాస్తే మహాకవి అయి పోతా మనుకొన్నారులావుంది పాపం.

సూర్యం- కాదుకాదు అలా అనరాదు. "కవియను నామంబు మాలకాకికిలేదే' అన్నాడు యిటువంటి కవీశ్వరులను చూసే కాబోలు ఒకాయన.పండితులెవరైనా యీ కం దార్థాలుచూస్తే మరెక్కడా కాండించి ఉమ్మివేయరు సుమా!

రామం- పూర్ణానంద బిరుదు ఎవ్వడో ఏ ఏభైయేళ్ళ క్రితమో చిక్కిందిగదా! యివన్నీ అప్పుడు వ్రాసుకొన్నవే నంటావా?

సూర్యం- అబ్బే మొదటి మూడూతప్ప మిగతా వన్నీ (శ్రీ) దయానందుల వారిని అన్యాపదేశంగా దూషించ డానికి యిటీవలనే వ్రాసినట్టు స్పష్టమవుతూంది. వారిని నిర్దయానందులంటూ శబ్దప్రయోగంచేసి పేర్కొన్నారు.

రామం- యీఅన్యాపదేశాలెందుకు? వారుచెప్పేవి సత్యము లైతే బహిరంగంగా చెప్పడానికి యీ పిరికితనం ఎందుకు? యిటీవల వ్రాసిన వానికి యీపాతరంగు పులమడ మెందుకు?

సూర్యం- ఓరి వెర్రివాడా! యీ మాత్రం గ్రహించలేవేం? ఏదైనా మళ్లీకేసువస్తే "అమ్మతోడు బాబుతోడు, యివి 50 సంవత్సరాలకిత్రితం వ్రాసాను ఆయన్నుగురించి వ్రాసినవికావు" అని వాదించుకొనడానికి యీ సృష్టి అంటాను.

రామం- అదేమిటి సృష్టి అంటున్నావు?

సూర్యం- వెనకటి తేదీవేస్తేకూడా సృష్టే.లే!!

రామం- నిజమేసుమా! యీ పద్యాలు యీ సందర్భంలో యీ గ్రంధంలో అచ్చువేయుడంచూస్తే దయానందుల వారిని తిరిగి దూషించడానికి తద్వారా వారికి మానసష్టం కల్గించడానికి బుద్ధిపూర్వకంగా తిరిగి వుపక్రమించారు అనుకోక తప్పదు. లేకపోతే యీ అప్రస్తుత ప్రసంగం యీ అకాండతాండవం ఎందుకు?

సూర్యం- ఏమో ఈ కర్మఫలం ఎట్లా పరిణమిస్తుందో ఎవరికెరుక? సకాలంలో బహిరంగంగా పత్రికలద్వారా క్షమాపణ కోరనిచో శ్రీకృష్ణజన్మస్థానం యీ పూర్ణానందులకు స్వాగత పత్రిక సమర్పించవచ్చుకుండా!

రామం:- వారు హరిజన రిజర్వుస్థానంలో ఎన్నికై పదవులలంక రించి యున్నారుకూడాను పాపం!

సూర్యం:- హరిజనులంటే జ్ఞాపకము వచ్చింది. ఛండాలురంటే యీవర్గంవారేకా! తమ కందార్థాలలో ఛండాలశబ్దం నీచార్థంలో ప్రయోగించి కులఘాతుకత్వంకూడా చేసుకొన్నారు.

రామం:- ఆకందార్థాలలో జారత్వ, చోరత్వాది దుర్గుణాలన్నీ కూడా ఆపాదించినారే-

సూర్యం- అగ్నిహోత్రానికి చెదలంటవు. ఏనుగుపోతూవుంటే దూరదూరంనుంచి కుక్కలు మొరుగుతూనే వుంటాయి. యిటువంటి మానసిక ప్రవృత్తి ఎట్లుకలుగుతుందో భాగవతుల కృష్ణదేశికస్వామి తమ కందార్థాలలో చక్కగా వివరించారు. ఎట్లంటే-

కందా:- జారులకు లోకులందరు జారులవలె తోచబడుట,
సహజగుణంబౌ, చోరులకు లోకులందరు చోరకులని
మదికిదోచు యునికి సహజమురా అట్లనె దుష్టాత్మునికి
సహజమురా, పారాము లేని సంసారాబ్ధిదాటించు వారిని
తమవంటి వారిగ గనుటెట్టియునికి సహజమురా; అట్లనె
దుష్టాత్మునికె సహజమురా!

రామం- ముమ్మాటికి నిజం. కాని శ్రీకృష్ణుడు జనకమహారాజు రీతిగా ఒకచేత రాజ్యాంగము. మరియొకచేత అధ్యాత్మతత్వము పూనిన యోధులమని తమ్ముతామే పొగడుకొంటూ ఒకకందార్థంకూడా వ్రాసుకొన్నారే!

సూర్యం- నక్కయెక్కడ నాగలోకమెక్కడ?

రామం- పూర్ణానందులవారి ఖండార్థాలూ అందులో వుద్దేశించిన యితరార్థాలూ, ఆత్మస్తుతీ, పరనిందా యివన్నీ అట్లావుంచు. యీ ఖండార్థాల్లోనే కొంత వేదాంతం కూడా ఆయన వ్రాసినట్టున్నారు? పోనీ అదేమైనా సరిగాఉందా?

సూర్యం- చంపేవుపో! అది కనుక సరిగాఉంటే అన్నీ సరిగానే వుండును. "మొదలు వంకరైతే చివరంతా వంకరే" అన్నారు పెద్దలు. గురువర్యుడే పరిపూర్ణమంటూ వ్రాసింది, పూర్ణభావంకాదు సరిగదా ఆ వేదాంతంద్వైతాద్వైత విశిష్టాద్వైతాల్లో ఏదీకాదు. అదేమైన మరిదాసబోధో, లేక మాలదాసరిబోధో లేక అన్నీ కలిపిన కలగూరగంప వేదాంతమో, మాత్రం నేను చెప్పలేను.

రామం- సరిసరి యిటువంటి కలగూరగంప వేదాంతంవల్ల పుట్టుచావులు లేకుండా పోతాయా?

సూర్యం:పుట్టు చావులు లేకుండా పోవుగాని, పుట్టగతులు మాత్రం లేకుండా పోతాయి.

రామం- సరే పెద్దలను, కేవలం అసూయాద్వేషాలతో అన్యాయంగా దూషించినందుకు ఏమిటి ఫలం?

సూర్యం- ఇహమందు కారాగారప్రాప్తి. పరమందు నరక ప్రాప్తి.సరేనా,యివియేవారికి మామంగళాశీర్వాదాలు

రామం- ఓం శాంతిః శాంతిః శాంతిః (ఇద్దరు నిష్క్రమింతురు)
